
# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 20
డిసెంబర్ 2025


## అంతోటి రామును పరామర్శించిన బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి



**పాలేరు డిసెంబర్ 19 ( నినాదం):** కూసుమంచి మూడు రోజుల క్రితం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో కాలుకు సంబంధించి శస్త్ర చికిత్స విజయవంతం గా పూర్తి చేసుకొని,కూసుమంచి మండల కేంద్రంలో తమ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకొంటున్న వెలుగు దినపత్రిక విలేఖరి అంతోటి రాము ను పరామర్శించి, వారు త్వరగా కోలుకుని యధావిధిగా తన వృత్తిలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించడం జరిగినది. అదేవిధంగా ఇటీవల 8 వ వార్డు యందు ఘన విజయాన్ని సొంతం చేసుకున్న క్రమంలో ఎన్నికల సంబధిత విషయాలు మరియు వార్డు సంబధిత సమస్యలు, కూసుమంచి పట్టణం సమస్యలు ప్రస్తావించడం, వాటి పరిష్కారం మార్గాలను చర్చించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు దామల్ల కోటి, అడపా శివ,మహమ్మద్ తాహిర్ హుస్సేన్,మండల బీజేపీ నాయకులు పొన్నం ఉపేందర్ నాయుడు తదితరులు పాల్గొనడం జరిగినది.

## తాడిచెర్ల నూతన సర్పంచ్ బండి స్వామిని యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



**మల్హర్ డిసెంబర్ 19 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కేంద్రం తాడిచెర్ల గ్రామ నూతన సర్పంచ్ బండి స్వామిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది మరియు శాలువతో సన్మా నించడం జరిగింది. ఇందులో కోట నవీన్, చాంద్ పాషా, ఆకుల ఓదెలు, వాటర్ ప్లాంట్ రవీందర్, బూడిద ప్రశాంత్, ఆకుల శివమణి, తదితరులు పాల్గొన్నారు

## రైతు ఖాతాల్లో నగదు పడేందుకు చర్యలు తీసుకోవాలి


### -అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 19 (నినాదం)** జిల్లాలోని అన్ని ధాన్యంకొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యానికి మిల్లుల నుంచి ట్రక్‌షీట్లు తెప్పించుకొని, ట్యాబ్ ఎంట్రీలను పూర్తి రైతుల ఖాతాల్లో వెంటనేనగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యానాయక్ ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ వరి ధాన్యం కొనుగోళ్లకుసంబంధించిన అంశంపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి, మండలాల వారీగాసమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రి కొనుగోలుకేంద్రాల్లో రైతుల నుంచి దాన్యం కొనుగోలు చేసిన తర్వాత వారికి నగదుపెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని మండలాల్లో టాబ్‌ఎంట్రీ ఆలస్యం కావడం కారణంగా రైతుల ఖాతాల్లో నగదు జమ కావడం ఆలస్యంఅవుతుందని, అలా జరగకుండా చూడాలన్నారు. వేగంగా రైతుల ఖాతాల్లో నగదు జమఅయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్,ి ఎం జగన్, డి ఆర్‌డి ఓ ఉమాదేవి, డిసీఓ, ఏపీఎం లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మల్లారం సర్పంచ్ మేకల రాజయ్యకు యూత్ అధ్యక్షులు ఘనంగా సన్మానం

### - యూత్ అధ్యక్షులు కలువల రవి సాగర్
### - యూత్ సభ్యులు మేకల అనిల్




**మల్హర్, డిసెంబర్ 19 (నినాదం):** మల్హర్ మండలం మల్లారం గ్రామంలో నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన కాంగ్రెస్‌సర్పంచ్ మేకల రాజయ్య, కు కలువల రవి సాగర్, యూత్ అధ్యక్షులు మరియుకాంగ్రెస్ యూత్ సభ్యులు, మేకల అనిల్, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ప్రజల మనసులను గెలుచుకున్న, సర్పంచ్ మేకల రాజయ్య, గ్రామాల అభివృద్ధికి,ప్రజల సంక్షేమానికి ముందుండి నడిపిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గెలుపొందిన సర్పంచులు సన్మానించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**మిర్యాలగూడ డిసెంబర్ 19(నినాదం):** మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున గెలిచిన సర్పంచులు శుక్రవారం ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ శాలువాలతో సన్మానించారు. శంకర్ నాయక్ ను నూతన సర్పంచులు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ చేసి ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులకు ధైర్యం చెప్పారు. గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రముఖ శిల్పి సుతార్ మృతి పట్ల మాజీ ఎంపీ సంతాపం



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 19 (నినాదం)** ప్రపంచ ప్రఖ్యాత శిల్పి, పద్మభూషణ్ అవార్డు గ్రహీత రామ్ వంజీ సుతార్ మరణం పట్ల మాజీ ఎంపీ,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి తన ప్రగాఢ సంతాపాన్నివ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ తీరాన గర్వకారణంగా నిలిచినడాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహానికి ప్రాణం పోసినమహోన్నత వ్యక్తి రామ్ వంజీ సుతార్ అని, ఆయన మరణం కళా రంగానికి తీరనిలోటని పేర్కొన్నారు.గుజరాత్‌లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ (సర్దార్ వల్లభాయ్‌పటేల్ విగ్రహం) వంటి అద్భుత కట్టడాలతో భారతదేశ కీర్తిని ప్రపంచవ్యాప్తంచేసిన ఘనత ఆయనదని చెప్పారు. తెలంగాణ గడ్డపై అంబేద్కర్ విగ్రహ రూపకల్పనలోఆయన చూపిన ప్రతిభ, అంకితభావం ఎప్పటికీ గుర్తుండిపోతాయని,రామ్ వంజీ సుతార్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు రావుల చంద్రశేఖర్ రెడ్డి తన సానుభూతిని వ్యక్తం చేశారు.

# ఒంటరిపోరులోనూ అజేయంగా నిలిచాం..




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్19(నినాదం):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ అజేయ శక్తిగా నిలిచిందని, అవాకులు చెవాకులు పేలిన వారి నోళ్లు ఒక్క సారిగా మూతపడ్డాయని, గెలిచిన సిపిఐ సర్పంచ్లు, వార్డు సభ్యులు నిస్వార్థంగా, పారదర్శకంగా ప్రజారంజక పాలన అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. నూతనంగా గెలుపొందిన సర్పంచ్లు, వార్డు సభ్యుల అభినందన సభ శుక్రవారం స్థానిక కొత్తగూడెం క్లబ్ లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా విచ్చేసిన కూనంనేని మాట్లాడుతూ గెలిచిన సిపిఐ అభ్యర్థులు ఆయా గ్రామ పంచాయతీల్లోని గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ఎజెండాగా ఉండాలని సూచించారు. పోటా పోటీగా ఒంటరి పోరుకు దిగిన సిపిఐ జిల్లా వ్యాప్తంగా 47 సర్పంచ్ స్థానాలను మంచి మెజార్టీతో గెలుచుకుందని, అదే విధంగా 57 ఉపసర్పంచ్ పదవులు దక్కించుకోగా, 432 వార్డుల్లో ఎర్రజెండా రెపరెపలాడుతోందన్నారు. మేజర్ గ్రామ పంచాయతీలను సైతం సిపిఐ ఖాతాలో పడ్డాయని తెలిపారు. తాము కాకలు తీరిని రాజకీయ పండితులం అని చెప్పుకునే వారి ప్రాంతాల్లో కూడా సిపిఐ దూసుకుపోయిందని, కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ కంటే సిపిఐకి అత్యధిక ఓట్లు పోలయ్యాయని చెప్పారు. ముగిసిన ఎన్నికల్లో సిపిఐకి కాంగ్రెస్ పార్టీ కనీసం మద్దతు తెలపలేదని, కానీ సిపిఐ స్నేహధర్మాన్ని పాటిస్తూ గతంలో కాంగ్రెస్ సర్పంచ్లు ఉన్న స్థానాల్లో తాము పోటికి నిలుపలేదని చెప్పారు. అయినప్పటికీ కాంగ్రెస్ నేతలు వ్యక్తిగత దూషణలకు దిగితూ దిగజారుడు రాజకీయాలు చేశారని, విలువలతో కూడుకున్న రాజకీయాలు, క్రమశిక్షణతో ఉన్న తాము తప్పిదాలకు తావివ్వలేదని చెప్పారు. కొందరు సిపిఐది ఏముందిలే, గత అసెంబ్లీ ఎన్నికల్లో తామే గెలిపించాం, వాళ్లకు అంత సీన్ లేదంటూ అవాకులు చెవాకులు పేలారని, కానీ దిమ్మదిరిగే ఫలితాలు సొంత కావడంతో ఇప్పుడు వారు ఎక్కడున్నారో కూడా అంతు చిక్కడం లేదని యద్దేవా చేశారు. ఇప్పటికైనా మాటలు జారడం మానుకుని స్నేహ బంధాన్ని నిలుపుకుంటే మంచిదని హితవు పలికారు. త్వరలో జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరగబోతున్నాయని, ఆ తర్వాత మున్సిపాలిటీ, కార్పోరేషన్ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. ఏ ఎన్నికలు వచ్చినా సిపిఐ దే పై చేయని, ఆ నాటి రాజకీయ పరిస్థితులు, ఆయా పార్టీల రాష్ట్ర పెద్దల నిర్ణయాల మేరకు కార్యచరణ ఉంటుందన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ గెలిచిన అభ్యర్థులు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగాలని, ఓటమి పాలైన వారు కృంగిపోకుండా రానున్న ఎన్నికల్లో సత్తా చాటేందుకు మనోధైర్యాన్ని కూడగట్టుకుని ముందుకు సాగాలని సూచించారు. అనంతరం గెలుపొందిన సర్పంచులు ఉపసర్పంచులతో పాటు వార్డు సభ్యులకు మెమొంటోలు అందజేసి శాలువాలతో సత్కరించారు.

## బుకింగ్ యాప్‌తో రైతులు సులభంగా ఎరువులు పొందండి..!



**పాలేరు డిసెంబర్ 19 ( నినాదం ):** నేలకొండపల్లి మండలం రైతులు ఎరువుల దుకాణాల వద్ద వేసి ఉండకుండా బుకింగ్ యాప్ ద్వారా సులభంగా పొందాలని కట్టుకాసారాం వ్యవసాయ విస్తీరణాధికారి బీ.శిరిష సూచించారు. మండలం లోని కట్టుకాసారం లో శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. బుకింగ్ యాప్ ఎలా చేసుకోవాలో రైతులకు వివరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు.సాగు చేసిన పంటలకు సరిపడా యూరియా సకాలంలో అందించే లక్ష్యంతో ప్రభుత్వం యాప్ ను ప్రవేశపెట్టిందని అన్నారు. యూరియా బుకింగ్ యాప్ ఈ నెల 20 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు లోకి వస్తుందని ఆమె తెలిపారు. రైతులు యాప్ ద్వారా యూరియా ను బుక్ చేసుకోవాలని సూచించారు.రైతులకు యూరియా బుకింగ్ చేసిన వెంటనే బుకింగ్ ఐడీ నెంబర్ అందుతుందని అన్నారు.ఐడీ నెంబర్ తో పాటు పాసు పుస్తకం. ఆధార్ కార్డు తీసుకుని మరుసటి రోజు లోపు బుక్ చేసుకోవాలని సూచించారు.రైతులకు యూరియా బుకింగ్ చేసిన వెంటనే బుకింగ్ ఐడీ నెంబర్ అందుతుందని అన్నారు.ఐడీ నెంబర్ తో పాటు పాసు పుస్తకం, ఆధార్ కార్డు తీసుకుని మరుసటి రోజు లోపు డీలర్ వద్ద యూరియా కొనుగోలు చేయవచ్చునని అన్నారు.రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు అరవిందరావు,రామాచారి, దామోదర్రావు,గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం మార్పుతో గ్రామీణ పేదలకు తీవ్ర నష్టం



నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 19 (నినాదం) : కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చినటు వంటి చట్టం ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలకు తీవ్ర అన్యాయం చేస్తుందని సిపిఎం నగర కమిటీ కార్యదర్శి సుజాత ఆధ్వర్యంలో నిజామాబాద్ ఆర్డిఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి అధికారులకు వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని అనేకు దఫాలుగా సవరించి పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలకు అనేక తూట్లు పొడిచింది అందుట్లో భాగంగానే మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని ఆర్ఎస్ఎస్ కమిషనర్ లో విబిజి రాంజీ గా పేరు మారుస్తూ పేదలకు అందాల్సినటువంటి 125 రోజులకు మారుస్తున్నట్టుగా చెబుతూ చివరికి ఉన్న పనిని కోతపెట్టే విధంగా చూపెడుతుందని ఆరోపించారు. రాష్ట్రాలకు నిధులు ఇవ్వకుండా అనేక సంవత్సరాలుగా కోతలు విధిస్తూ చివరిగా చట్టాన్ని మార్చి కొత్త పథకంలో 40% నిధులు రాష్ట్రాల భరించాలన్నడం ఈ పథకాన్ని తప్పుదారి పట్టించడమే ఇప్పటికే రాష్ట్రాల వద్ద నిధులు లేక సరైనటువంటి అభివృద్ధి పనులు చేయలేనటువంటి పరిస్థితిలో కొత్తగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి పథకం వలన ఆర్థిక భారం తీవ్రంగా పడుతుంది అంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించాల్సి నటువంటి ఉపాధి హామీని ప్రజలకు అందకుండా వారిని మరింత దిగుజార్చే విధంగా ఈ పథకాన్ని తీసుకొచ్చింది ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం పునః ఆలోచించాలని మహాత్మా గాంధీ పేరుతో ఉన్నటువంటి ఉపాధి హామీచట్టాన్ని కొనసాగించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యురాలు అనిత, పార్టీ సభ్యులు సంగీత, రజియా, యశోద,మంగళ్ బాయ్ ,సారిక, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తా



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 19 (నినాదం)** విద్యాభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని సర్పంచ్ నక్క బంగారయ్య చెప్పారు. వనపర్తి జిల్లా గోపాలపేట మండలం పొలికే పహాడ్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన నక్క బంగారయ్యను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న టీచర్ల కొరత, తరగతి గదులు, పాఠశాల గ్రౌండ్,ల్యాబ్ తదితర సమస్యలు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకుతమ వంతు సహకారం అందిస్తానని చెప్పారు. పాఠశాలలో విద్యార్థులు చదువులోఎదుర్కొంటున్న సమస్యలకు మొదటి ప్రాధాన్యతనిచ్చి పరిష్కరిస్తానన్నారు. తక్షణంగా స్కూల్ గ్రౌండ్ సర్వే చేయిస్తానని, తరగతి గదులు, టీచర్స్ కొరతఒక్కొక్కటిగా పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జనవరి 26నరిపబ్లిక్ డే సందర్భంగా తన సొంత డబ్బులతో హైస్కూల్ కు కొత్త డ్రమ్స్ కోసంరూ.10వేలు ఇస్తానని మాట ఇచ్చారు. పాఠశాలలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, గ్రామపంచాయతీ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తుల సహకారంతో పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం,ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ భోగ నిత్యానందును సత్కరించిన పద్మశాలీలు



**ఆర్మూర్, డిసెంబర్ 19 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని పద్మశాలి కళ్యాణ మండప భవనంలో శుక్రవారం మోర్తాడ్ పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు జక్కం పృథ్వీరాజ్, పద్మశాలి కార్యవర్గ సభ్యులు, కుల సభ్యులు పద్మశాలి ముద్దుబిడ్డ మోర్తాడ్ గ్రామ సర్పంచిగా రెండవసారి విజయం సాధించిన భోగ నిత్యానందును మోర్తాడ్ పద్మశాలి కుల పెద్దలు సంఘ సభ్యులు ఘన సన్మానం నిర్వహించారు. మోర్తాడ్ పద్మశాలి ముద్దుబిడ్డ భోగ నిత్యానంద్ రెండవసారి బుధవారం రోజు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయం సాధించారు. గత మోర్తాడ్ గ్రామతాజా మాజీ సర్పంచ్ భోగాధరని ఆనంద్ విజయం సాధించి అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందడం, గ్రామ అభివృద్ధికి కృషి చేయడం పట్ల, మళ్లీ రెండవసారి బీసీలకు అవకాశం రావడంతో, భోగ ఆనంద్ బరిలో దిగి మోర్తాడ్ గ్రామ సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా మోర్తాడ్ పద్మశాలి కుల పెద్దలు, సంఘ సభ్యులు సర్పంచ్ గా విజయం సాధించిన భోగా నిత్యానందుకు విజయోత్సవ సన్మాన సభను నిర్వహించారు. విజయం సాధించిన భోగ ఆనంద్ కు పద్మశాలి కుల పెద్దలు, సంఘ సభ్యులు, యువకులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సత్కరించి, గల సన్మానం గావించారు. ఈ సందర్భంగా విజయం సాధించిన మోర్తాడ్ గ్రామ సర్పంచ్ భోగా నిత్యానంద్ మాట్లాడుతూ, తనకు పద్మశాలీలు ముందు నుండి ప్రతి విషయంలో ముందుంటున్నారని, పద్మశాలీల సహకారం ను ఎన్నడూ మరిచిపోనని నూతన విజయం సాధించిన మోర్తాడ్ సర్పంచ్ భోగా నిత్యానంద్ పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా, పార్టీలకతీతంగా, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. అభివృద్ధిలోనూ పద్మశాలీ కుల పెద్దలు,సంఘ సభ్యులు ఎప్పటి మాదిరిగానే సహాయ సహకారాలు అందించాలని నూతన సర్పంచిగా ఎన్నికైన భోగా ఆనంద్ పద్మశాలి కుల పెద్దలను, సంఘ సభ్యులను, యువకులను కోరారు. తనను రెండుసార్లు రాజకీయ భవిష్యత్తు లో అన్ని విధాలుగా పూర్తి సహాయ సహకారాలు అందించిన పద్మశాలి కుల సంఘ సభ్యులను తన ఆత్మలో నిలుపుకున్నానని భోగ నిత్యానంద్ పేర్కొన్నారు. పద్మశాలి కుల పెద్దలకు,సంఘ సభ్యులకు, పద్మశాలి యువకులకు మోర్తాడ్ గ్రామ సర్పంచిగా విజయం సాధించిన భోగా నిత్యానంద్ మరోసారి పద్మశాలి కుల పెద్దలకు, సంఘ సభ్యులకు, యువకులకు, ధన్యవాదాలు తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి సర్పంచ్ బంగారయ్య సాయం



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 19 (నినాదం)** వనపర్తి జిల్లా గోపాల్ పేటమండలం పొలికేపాడు గ్రామానికి చెందిన కోడిగంటి కిష్టమ్మ అనారోగ్యంతోశుక్రవారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ నక్కబంగారయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మానవతా దృక్పథంతోఆయన రూ.4 వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ధైర్యంగాఉండాలని ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలోగ్రామస్తులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## అబద్ధలా పునాదులపై ఉన్న కాంగ్రెస్ కూలడం ఖాయం



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 19 (నినాదం)** అబద్ధాల పునాదులపై ఉన్నకాంగ్రెస్ పార్టీ కూలడం ఖాయమని, స్థానిక సంస్థ ఎన్నికల్లో నిశ్శబ్దవిప్లవం కనిపించిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ అన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలోనిమాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాస స్వగృహంలో శుక్రవారంపత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గట్టు యాదవ్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అలివికాని, ఆచరణ సాధ్యం కాని 420 హామీలు,6గ్యారంటీలు ఇచ్చి అమలు చేయలేక ప్రజల వ్యతిరేకతకు గురయ్యారనిఅన్నారు.నిశ్శబ్ద విప్లవం ద్వారా ప్రజలు బిఆర్ఎస్ పార్టీని, కెసిఆర్ నుఆదరించారని, ఇది తట్టుకోలేని ఎమ్మెల్యే అసహనంతో ప్రజాస్వామ్యానికి చేటుతెచ్చేవిధంగా మాట్లాడుతున్నారని ఆయన దుయ్యబట్టారు.59 మంది సర్పంచులనుగెలిపించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాధనాన్ని తన ప్రచార ఆర్భాటం కోసం రూ.3000కోట్లు దుబారా ఖర్చు చేశారని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటిశ్రీధర్ ఆరోపించారు. అందాల పోటీలకు, తెలంగాణ సమ్మిట్, ఢిల్లీ పర్యటనలకు,ప్రజా పరిపాలన ప్రచారం కోసం, ఫుట్ బాల్ స్టేడియం కోసం ప్రజాధనాన్ని వాడిసంక్షేమ పథకాలు బంద్ పెట్టారని విమర్శించారు.కెసిఆర్ హయాంలో 135 గ్రామ పంచాయతీలకు గాను 122 పంచాయితీలు గెలిపించిప్రజల హృదయాలలో నిలిచారని, రేవంత్ పాలనలో వైఫల్యం చెందినందుకే 50శాతంపంచాయతీలకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు.ప్రజలు కెసిఆర్ సుస్థిర పాలన, నిరంజన్ రెడ్డి ప్రజాపాలన కోరుకుంటున్నారనివాకిటి శ్రీధర్ అన్నారు.క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే అబ్బ సొత్తు కాదని, బీఆర్ఎస్ సర్పంచులు నీగేటు కూడా తొక్కరని, రాబోయే బీఆర్ఎస్ ప్రభంజనంలో ఎమ్మెల్యే కొట్టుకోపోవడంఖాయమని మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్ విమర్శించారు. ఎమ్మెల్యే ఎన్నిఅరాచకాలు, ప్రలోభాలు, దౌర్జన్యాలకు పాల్పడినా ప్రజలు బిఆర్ఎస్ పార్టీకిఅండగా నిలిచి 59మంది సర్పంచులను గెలిపించారని అన్నారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కట్టించిన క్యాంపు కార్యాలయంలో ఉంటూ బిఆర్ఎస్‌సర్పంచులను గేటు తొక్కనీయను అంటావా.. నిన్ను గేటు బయటికి మెడ పట్టి గెంటేరోజులు దగ్గరలో ఉన్నాయని ఆయన హెచ్చరించారు. ఘనపురం మండలం సమావేశంకు తులంబంగారం, మహిళలకు రూ.2500, వృద్ధులకు రూ.4000, వికలాంగులకు రూ.6000,నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యా బరోసా,విద్యార్థినులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్, గ్యాస్ సబ్సిడీ, రైతులకురైతు భరోసా, రైతు రుణ మాఫీ, రైతు బీమా ఇచ్చిన తర్వాతనే రావాలని డిమాండ్‌చేశారు. రెండేండ్లలో ఎమ్మెల్యే పీకింది ఏమీలేదని, ఇంకా మూడేండ్లలో ఏమిపీకలేరని ప్రజలు గుర్తించారని, ఇప్పటికైనా ప్రతిపక్షాలను గౌరవించడంనేర్చుకోవాలని ఆయన హితవు పలికారు.ఈ సమావేశంలో జిల్లా మీడియా కన్వీనర్‌నందిమల్ల అశోక్, పెబ్బేరు మున్సిపల్ వైస్ చైర్మెన్ కర్రెస్వామి, నాయకులురాళ్ళ కృష్ణయ్య, ఎద్దుల సాయి కుమార్, స్టార్ రహీమ్, జోహెబ్ హుస్సేన్,చిట్యాల రాము, రామకృష్ణ పాల్గొన్నారు.

నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, తెలంగాణ

20 డిసెంబర్ 2025



## ఆధునిక ల్యాబ్ సేవల సౌకర్యానికి కృషి

**అత్యవసర ఆధునిక బెడ్ల సౌకర్యాన్ని పెంచుతాం**

**ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి**

**డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వి.శేఖర్**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 19 (నినాదం):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రస్తుత జనాభాకు అనుగుణంగా, అవసరమైన ఆధునిక ల్యాబ్ సేవల సౌకర్యం, రోగులకు మెరుగైన చికిత్సకు ఆధునిక అత్యవసర బెడ్ ల సంఖ్యను పెంచుటకు నిర్ణయించామని ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్ తెలిపారు. శుక్రవారం బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, పాతలజీ డిపార్ట్మెంట్ విభాగాది పతులతో అత్యవసర సమావేశం నిర్వహించారు ఈ ఆసుపత్రి లో వున్న ల్యాబ్ సౌకర్యాలు సేవలు ప్రస్తుత పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి, అన్నింటిని ఒకేచోటికి మార్చి అదునీకరించాలని నిర్ణయించినట్లు తెలిపారు ఐ. సి. యూ బెడ్స్ కూడ పెంచాలని, వాటిని ఆదునీకరించాలని ఒక సమగ్ర నివేదిక తయారు చేసి త్వరలో స్థానిక ప్రజా ప్రతినిధులను, శాసన సభ్యులను మరియు జిల్లా కలెక్టర్ ను కలిసి వివరించాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో వివిధ విభాగాధిపతులు డాక్టర్ ఫైహెదా,డాక్టర్ శిరీష, డాక్టర్ గణేశ్, డాక్టర్ శ్రీకాంత్,సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ రవిశంకర్ ,ఆర్ఎంఓ డాక్టర్ రోహిత్,వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లింలకు

# రగ్గులు పంపిణీ



**ఇల్లందు, డిసెంబర్ 19 (నినాదం):** పట్టణంలోని స్టేషన్ బస్తి పరిధిలో ఉన్నటువంటి దాదాపు 50 కుటుంబాలకు చెందిన పేద ముస్లింలకు దివ్యాంగుడైన ఎండి ముజాహిద్ అలియాస్ ఆటో షాజన్ రగ్గులు భోజన అన్న పానీయాలను పంపిణీ చేశారు. శుక్రవారం స్టేషన్ బస్తి మసీదు పరిధిలోని మత పెద్దల సమక్షంలో పేద ముస్లింలు చలి తీవ్రతను తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్న దృశ్యాన్ని గమనించి ముజాహిద్ తన తోచిన సహాయ నంది చేసేందుకు 50 మందికి పైగా ముస్లింలకు ఈ రగులను పంపిణీ చేశారు. ముజాహిద్ చేపట్టిన ఈ సామాజిక సేవా కార్యక్రమాన్ని చూసిన ప్రతి ఒక్కరు దివ్యాంగుడైనప్పటికీ మనసున్న సేవా కార్యక్రమాలను చేయడం పట్ల ప్రశంసలు అభినందనలు తెలియజేశారు.

## విపత్తుల సమయంలో ప్రాణ నష్టాన్ని నివారించవచ్చు

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**



**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 19( నినాదం):** ముందస్తు అప్రమత్తత తో విపత్తుల సమయంలో ప్రాణ నష్టాన్ని నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం, ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల నివారణ నిర్వహణ చర్యలపై సిఎస్ రామకృష్ణ రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి) అధికారులతో కలిసి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ ను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ లను ఆయన ఆదేశించారు.ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాన్ని నివారించడంతోపాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని చెప్పారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని స్పష్టం చేశారు.వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. విపత్తుల సమయంలో సుమారు 35 శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీటి విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాల రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని చెప్పారు.అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమయ్యే అన్ని సేవల టోల్ ఫ్రీ నంబర్ల సమాచారం ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ , ఏఎస్పి రమేష్ ,జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి అగ్నిమాపక శాఖ అధికారి సందీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తతో సైబర్ నేరాలకు చెక్...!

**వ్యక్తిగత వివరాలు తెలియని వారికి ఇవ్వవద్దు**

**సైబర్ మోసాల పట్ల విస్తృత ప్రచారం కల్పించాలి**

**సైబర్ క్రైమ్ నియంత్రణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్19:(నినాదం):** సాంకేతికత అభివృద్ధి చెందుతున్న నేటి రోజుల్లో ప్రతి ఒక్కరూ అప్రమ త్తంగా ఉంటూ సైబర్ నేరాలకు పు ల్ స్టాప్ పెట్టాలని జిల్లా కలెక్టర్ అ నుదీప్ దురిశెట్టి అన్నారు.సైబర్ క్రైమ్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ నందు అధికారులు, సి బ్బందికి సైబర్ క్రైమ్ నియంత్రణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్ర త్యేక అవగాహన కల్పించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లా డుతూ సైబర్ క్రైమ్ జరగకుండా ఉండేందుకు సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉం డాలని అన్నారు. పెరుగుతున్న సాంకేతికతతో నేరాల ప్రవృత్తి మా రుతున్నదని, ప్రతి ఒక్కరికి సాం కేతికత అందుబాటులోకి రావడం వల్ల కొంత మంది వాటిని దుర్వి ని యోగం చేస్తున్నారని కలెక్టర్ తెలి పారు.ఫోన్ వాడకంలో మనం అప్ర మత్తంగా ఉండాలని, బహుమతు లు గెలిచారు, రుణం మంజూ రైం దని, డిస్కౌంట్, వ్యాపారాల రిట ర్న్, ప్లాట్ ల విక్రయం మొదలగు వై విధ్యమైన కారణాలతో పంపే ఎటు వంటి లింక్ లను క్లిక్ చేయవద్దని కలెక్టర్ సూచించారు.బ్యాంకు నుం చి ఫోన్ చేస్తున్నామంటూ కాల్ చేసే మోసగాళ్లకు ఎట్టి పరిస్థితుల్లో వ్యక్తి గత వివరాలు, ఓటిపి తెలియ జే యరాదని అన్నారు. సైబర్ నేరాల లో అధికంగా బాగా చదువు కున్న వారు చిక్కుకుంటున్నారని, ఆన్ లైన్ గేమింగ్ లో చాలా మంది డ బ్బులు పెట్టి మోసపోతున్నారని కలెక్టర్ తెలిపారు. షాపింగ్ చేసే సమయంలో మన ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్, వ్యక్తిగత సమా చారం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని కలెక్టర్ సూచించారు.మనం ఫోన్ బ్యాంకు లాగా మారి పోయిందని, నేటి సమాజంలో అధికంగా బ్యాం కుకు వెళ్లే అవసరం ఉండటం లేద ని, ఆర్థిక లావాదేవీలకు సంబంధిం చిన వివరాలు ఫోన్ లో ఉన్నప్పు డు మనం అప్రమత్తంగా ఉండా లని, అనవసరంగా ఫోన్ వివరాలు ఇవ్వవద్దని అన్నారు.మనం ఫోన్ లో ముఖ్యమైన పాస్ వర్డ్ లను రెగ్యులర్ గా మారుస్తూ ఉండాలని అన్నారు. ఫోన్ లో సులువైన పాస్ వర్డ్ పెట్టుకోవద్దని అన్నారు. మనం ఇతరులకు ఫోన్ ఇవ్వవద్దని, ఇం ట్లో పిల్లలకు ఇచ్చే సమయంలో మన పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులకు, స్నేహి తులకు, చుట్టుపక్కల ప్రజలకు సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన క ల్పించాలని కలెక్టర్ తెలిపారు. అనం తరం ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సైబర్ క్రైమ్ నియంత్రణకు సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు ఈ సమావేశం లో సైబర్ క్రైమ్ అడిషనల్ ఎస్పీ జి. బిక్షం రెడ్డి, డి ఎస్.పి సి.హెచ్. ఆర్.వి. ఫణీందర్, సిఐ కే. నరేష్, డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా అధికా రులు, కలెక్టరేట్లోని వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందులో ఎగిరిన పసుపు జెండా...

- జిల్లాలో ఏకైక టిడిపి సర్పంచ్ చాందవత్ రమేష్
- సర్పంచ్ ఎన్నికల్లో చరిత్ర సృష్టించిన టిడిపి
- బెదిరింపులు ప్రలోభాలు భయభ్రాంతులకు అన్నింటిని ఎదురొడ్డి గెలిచిన చాందావత్
- టిడిపి జెండాను నిలబెట్టిన ముద్రగడ





**ఇల్లందు, డిసెంబర్ 19 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొత్తంలో ఏకైక టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా ఇల్లందు మండలం విజయలక్ష్మి నగర్ పంచాయతీ నుండి పోటీ చేసిన టిడిపి బలపరిచిన అభ్యర్థి చాందావత్ రమేష్ ఎవరు ఊహించని కనివిని ఎరగని రీతిలో 21 అడ్డా ఎర్రగడ్డ అని చెప్పుకునే వాళ్లనోళ్లను మూగించే విధంగా సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొంది పసుపు జెండాని ఎగరవేసి చరిత్ర సృష్టించారు. ఇల్లందులో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కనివిని ఎరగని ఎవరు ఊహించని కనీసం కలలో కూడా తలుచుకొని విధంగా ఇల్లందు గడ్డపై టిడిపి బలపరిచిన అభ్యర్థి మండలంలోని విజయలక్ష్మి నగర్ పంచాయతీ సర్పంచ్ గా గెలుపొంది అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశారు. గెలుపు ప్రకటించిన గంట పాటు ఎవరు నోరు మెదపని పరిస్థితి. తీవ్ర చలిలో ఇతర పార్టీల అభ్యర్థులకు ఒక్కసారిగా చెమటలు పట్టాయి. ఈ పంచాయతీ పరిధిలో 10 వార్డులు ఉండగా టిడిపి బలపరిచిన పదిమంది వార్డు సభ్యులతో పాటు సర్పంచ్ అభ్యర్థిగా చందవత్ రమేష్ బరిలో నిలిచారు. విచిత్రం ఏంటంటే ఇక్కడ 10 వార్డుల్లో కాంగ్రెస్ సిపిఐ బలపరిచిన అభ్యర్థులు 8 గెలవగా టిఆర్ఎస్ అభ్యర్థులు రెండు గెలిచారు. సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన రమేష్ వార్డు స్థానానికి సైతం పోటీ చేసి ఓడిపోయి సర్పంచ్ గా గెలిచి నిలిచాడు. ఇది ఎక్కడ రాజకీయ నాయకులను ఓటర్లను విస్మయానికి గురి చేసింది. బెదిరింపులు అదిరింపులు ప్రలోభాలకు ఎదురొడ్డిన : చాందావత్. పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ వేసింది మొదలు ఉపసంహరణ, ఓటింగ్ రోజు వరకు నామినేషన్ అభ్యర్థి చందవత్ రమేష్ కు రాజకీయపరమైన శాఖ పరమైన స్థానిక పరమైన కుటుంబపరమైన ఆర్థికపరమైన బెదిరింపులు అదిరింపులు చులకన భావాలు అవమానాలు ఇలా ఒక్కటేంటి అన్ని రకాల ప్రయోగాలను ప్రత్యర్థి పార్టీలు చేసినప్పటికీ వీటన్నింటిని ఎదుర్కొని గెలిచి నిలిచి 21 అడ్డ ఎర్రగడ్డ అని విర్రవీగే వారికి పసుపు జెండా ఎగరవేసి తన సత్తా నిరూపించుకున్నాడు. అక్కడ ఉన్న ఓటర్లు సైతం విలక్షణమైన తీర్పునిచ్చి చందావత్ నమ్మకాన్ని నిలబెట్టి గెలిపించారు. వార్డు మెంబర్లు అన్నింటిని ఓడిపోయి సర్పంచ్ గా గెలవటం విలక్షమైన తీర్పుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎవరి ఊహాలకందని విధంగా టిడిపి సర్పంచ్ అభ్యర్థి గెలవడం ఆశ్చర్యకరమైన అంశం. టిడిపి ముద్రను నిలిపిన ముద్రగడ..

## మంత్రి తుమ్మలను కలిసిన దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి



**దమ్మపేట, డిసెంబర్ 19(నినాదం):** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన దమ్మపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి, ఉపసర్పంచ్ అంగోతు శ్రీను, వార్డు సభ్యులతో కలిసి శుక్రవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను గండుగలపల్లి గ్రామంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కోసం గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలపై మంత్రి తుమ్మల తో చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్‌ను ఉల్లంగించిన సోమ్లా తండా బీఆర్ఎస్ నాయకులు



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 19(నినాదం):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం సోమ్లా తండా గ్రామ పంచాయతీ లో 10 గంటల సమయంలో బీఆర్ఎస్ పార్టీ వాళ్లు పర్మిషన్ లేకుండా డీజే పెట్టుకొని మరియు రెండు కార్లతో ఊరేగింపు చేసుకుంటూ ప్రజలను ఇబ్బంది గురి చేస్తున్న సమయంలో విలేజ్ నుండి 100కు డయల్ చేయడం వల్ల పోలీసులు తండాకు రావడం జరిగింది. అప్పటికే అందులో ఉన్న లీడర్లు ప్రెజెంట్ సర్పంచ్ గా గెలిచినటువంటి వ్యక్తి భూక్య రాజేందర్ బాపా, భూక్య బహదూర్ సింగ్,భూక్య అర్జున్ సింగ్, లకావత్కొండయ్య, భూక్య విజేందర్ మంగ్య,భూక్య సిరి,భూక్య పవన్,భూక్య శ్రీరాములు అనే వ్యక్తులు ఉన్నారు.

# ప్రపంచ ధ్యాన దినోత్సవానికి ఖమ్మం సిద్ధం...

- డిసెంబర్ 21న జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఉదయం 6 నుంచి 9 వరకు ధ్యాన-యోగ శిబిరం




**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 19 :(నినాదం):** ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పుర స్కరించుకొని డిసెంబర్ 21న ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో భారీ యోగా-ధ్యాన శిబిరం నిర్వహించనున్నారు. ఈ కార్యక్ర మానికి ఖమ్మం యోగ ధ్యాన సమా ఖ్య కన్వీనర్ వంజాకు లక్ష్మీనారా యణ అధ్యక్షత వహించనున్నారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మాట్లాడిన లక్ష్మీనారాయణ యోగా, ధ్యానం ద్వారా అద్భుత మైన ఆరోగ్యం, ఆనందం, మానసిక ప్రశాంతతను పొందవచ్చని అన్నా రు. ప్రతిరోజూ కొద్దిసేపు ధ్యానం చేసేందుకు ప్రజలు అలవాటు చేసు కోవాలని సూచించారు.ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు జరగనున్న ఈ కార్యక్రమానికి రా ష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తు మ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లు సహా ప లువురు ప్రముఖులను ఆహ్వానిం చినట్టు వివరించారు.డిసెంబర్ 21 అతి చిన్న పగలు - అతి పెద్ద రాత్రి కలిగిన ప్రత్యేకమైన రోజు అని, ఇది ప్రకృతి మార్పులతో ఆత్మపరిశీలన, సమతుల్యత వంటి భావాలను సూచిస్తుందని పేర్కొన్నారు.ధ్యానం అనేది వేల సంవత్సరాల నాటి సర్వమానవీయ సాధన అని తెలి పారు. ధ్యానం మనస్సులోని భా వోద్వేగాలను నియంత్రించి ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తుందని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ఒత్తిడి, భయం, ఆందోళన, మాన సిక అలసట వంటి సమస్యలకు ధ్యానం అత్యుత్తమ పరిష్కారమని తెలిపారు.ప్రపంచ ధ్యాన దినోత్స వం సందర్భంగా మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించడం, శాంతి, ప్రేమ, సౌహార్ద విలువలను విస్తృతం చేయడమే లక్ష్యమని అ న్నారు. వ్యక్తిగత శాంతి ద్వారా కు టుంబం, సమాజం, ప్రపంచ శాంతి సాధ్యమవుతుందని వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఆయు ష్ డిపార్ట్మెంట్ జిల్లా ప్రోగ్రాం ఆఫీ సర్ బాబు నాయక్, పిరమిడ్ స్పి ర్చువల్ సొసైటీ డైరెక్టర్ కాశిన ఆ నంద్ ప్రసాద్, గురుదక్షిణ ఫౌండే షన్ సీతారాములు, రామచంద్ర మి షన్ వరలక్ష్మి, బ్రహ్మకుమారి రమా దేవి, గోదాదేవి పిరమిడ్ నిర్వాహ కులు జంజీరాల వెంకట రాములు, పతంజలి యోగా సెంటర్ కొదు మూరు సురేష్, సర్దార్ పటేల్ స్టేడి యం ధ్యాన కేంద్ర నిర్వాహకులు చావా ఉమామహేశ్వరరావు తది తరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ మొబైల్ యాప్‌పై అవగాహన



**మల్హర్ డిసెంబర్ 19 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కొయ్యూరు రైతువేదిక నందు వ్యవసాయ డైరెక్టర్ చే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఫర్టిలైజర్ మొబైల్ ఆప్ గురించి వివరించడం జరిగింది దీనిలో భాగంగా వ్యవసాయ శాఖ మల్హారావు మండల వ్యవసాయ అధికారిణి బొల్లపెల్లి శ్రీజ మాట్లాడుతూ రైతులు జిల్లా స్థాయిలో ఎన్ని యూరియా సంచులు ఉన్నాయో రైతులు యాప్లో చూడవచ్చు. ముందస్తు బుకింగ్ సౌకర్య అవసరమైన పరిమాణాన్ని ముందుగానే బుక్ చేసి, అనుకూలమైన డీలర్ను ఎంపిక చేసుకోవచ్చు బుకింగ్ ఐడి ఆధారంగా కొనుగోలు బుకింగ్ పూర్తయిన తర్వాత బుకింగ్ ఐడి లభిస్తుంది. ఆ ఐడి చూపించి యూరియా పొందవచ్చు పంట & సాగు విస్తీర్ణ ఆధారిత కేటాయింపు పంట రకం, సాగు చేసిన విస్తీర్ణం ఆధారంగా యూరియా పరిమాణం లెక్కించబడుతుంది కౌలుదారు రైతులకు సౌకర్యం ఆధార్ ధృవీకరణతో పాటు భూమి యజమాని వివరాలు నమోదు చేసి కౌలుదారు రైతులు కూడా యూరియా బుక్ చేసుకోవచ్చు ఏఈఓల సహాయం & హెల్ప్ లైన్, సందేహాల కోసం వ్యవసాయ విస్తరణ అధికారులు సహాయం అందిస్తారు. వ్యవసాయ అధికారులకు మరియు ఫర్టిలైజర్ డీలర్లకు ఫర్టిలైజర్ అప్ గురించి వివరించడం జరిగింది మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, ఫర్టిలైజర్ డీలర్స్ మరియు రైతులు పాల్గొన్నారు.

# టీపీఎఫ్ రాష్ట్ర నాలుగవ మహాసభలు విజయవంతం చేయండి

**తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్**



**మల్హర్ డిసెంబర్ 19 (నినాదం):** మల్హర్ మండలం కొయ్యూరు గ్రామంలో కొమరం భీం విగ్రహం దగ్గర తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాలుగవ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్,మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు పూర్తి కాబోతున్నది రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ప్రజలు 40, సంవత్సరాలు అవిశ్రాంత పోరాటం నడిపారు ఈ క్రమంలో ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారు వ్యక్తులుగా శక్తులుగా సంస్థలుగా తెలంగాణ సమాజం సంవాదం నడిపింది సంభాషించింది రగిలిపోయింది మొదటి దశ తెలంగాణ ఉద్యమ పోరాటంలో ఉద్యోగుల విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు 360 మంది విద్యార్థులు పోలీసు స్థూటాలకు బలయ్యారు తర్వాత కాలంలో ఉద్యోగులు తమ హక్కుల కోసం పోరాడుతూ తెలంగాణ ఆకాంక్షలు సజీవంగా ఉంచారు. 90వ దశకంలో దేశవ్యాప్తంగా చిన్న రాష్ట్రాల ఏర్పాటు మరోసారి ఎజెండ పైకి వచ్చింది. ఈ నేపథ్యంలో తెలుగు నేలలో ప్రధాన విప్లవ పార్టీ గా ఉన్న పీపుల్స్ వార్ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను బలపరిచే డాక్యుమెంట్ను విడుదల చేసింది ఆ డాక్యుమెంట్ ప్రజలను ప్రజాసాంకవాదులను మేధావులను కళాకారులను విశేషంగా ప్రభావితం చేసింది ఈ కక్రమంలో భువనగిరి డిక్లరేషన్ సూర్యాపేట డిక్లరేషన్ వరంగల్ డిక్లరేషన్లు తెలంగాణ సమాజం లో పెద్ద కదలికను తీసుకువచ్చాయి మేధావులు ఒకవైపు కవులు కళాకారులు మరోవైపు సాహిత్య కృషి చేశారు తెలంగాణ జన సభ తెలంగాణ ఐక్యవేదిక తెలంగాణ మహాసభ తెలంగాణ సంస్కృతి వేదిక తెలంగాణ స్టడీ ఫోరం వంటి సంస్థలు ఏర్పాడి నిర్మాణాత్మక కృషి చేశాయి 2001లో కొందరు పార్లమెంటరీ రాజకీయ నాయకుల తెలంగాణ ఉద్యమంలోకి ప్రవేశించి తమ ప్రయోజనాల కోసం ఉద్యమాన్ని ఉపయోగించుకున్నారు 2004లో అధికారంలోకి వచ్చిన రాజశేఖర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి హత్యలు దాడులు బెదిరింపులు అరెస్టులు కొనసాగించారు. అమరుడు గద్దర్ నాయకత్వంలో ఉద్యమకారుల ందరూ తెలంగాణ వ్యాప్తంగా శాంతియాత్ర చేశారు ఈ కాలంలోనే రాజశేఖర్ రెడ్డి మరణం కేసీఆర్ ఆమరణ దీక్ష తెలంగాణ సమాజంలో కదలిక తీసుకువచ్చింది కేంద్ర ప్రభుత్వం 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మొదలు పెడుతున్నట్లు ప్రకటించి వెనువెంటనే వెనక్కి తగ్గింది ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ ఏర్పడింది రాజకీయ జేఏసీ ఉనికి లోకి వచ్చింది మళ్ళీ తెలంగాణ ఉద్యమం లో దోబూచులాట మొదలైంది ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో తెలంగాణ ఉద్యమకారులందరూ ఏకమై 2010 అక్టోబర్ 9న అమరుడు గద్దర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్) ఏర్పడింది పార్లమెంట్లో తెలంగాణ బిల్లులు ప్రవేశపెట్టాలని డిమాండ్తో టీపీఎఫ్ పని చేసింది తెలంగాణలో ప్రజాస్వామ్యం పునరుద్దించాలని లక్ష్యంతో తన కార్యకర్తలను రూపొందించుకుంది అమరులు గద్దర్ ఆకుల భూమయ్య మద్దిలేటి నాయకత్వంలో పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో టిపిఎఫ్ క్రియాశీలక పాత్ర పోషించింది 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా కొత్త రాష్ట్రంలో ప్రజాస్వామిక హక్కులు అమలు కోసం అనేక ఉద్యమాలు నిర్వహించింది కేసీఆర్ అమలు చేసిన ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజిలేకుండా సంస్థ పోరాడింది ఈ క్రమంలో కెసిఆర్ ప్రభుత్వం 2018 నుంచి నిర్బంధాన్ని అమలు చేసి టీపీఎఫ్ నాయకులను కార్యకర్తలు అరెస్టు చేసి జైలు పాలు చేసింది అయినా కూడా సంస్థ తిరిగి తన బలాన్ని కూడగట్టుకుని ప్రజల్లో పనిచేస్తూనే ఉంది ఈ క్రమంలో రాష్ట్ర నాలుగో మహాసభలు జరుపుకోవడానికి సంసిద్ధమయింది. అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు కార్మికులు రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈనెల 28 29 తేదీలలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరుగు మహాసభలను విజయవంతం చేయాలని కిరణ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి. తెలంగాణ అసంకటిత కార్మిక సమాఖ్యల రాష్ట్ర కార్యదర్శి ఐదు బాపు. ఆదివాసి మహిళా నాయకురాలు గడ్డం సమ్మక్క. దళిత నాయకురాలు మేకల కళ. బిసి మహిళా నాయకురాలు సెన్నవనేని నర్సక్క.తదితరులు పాల్గొన్నారు.